ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నేడు నామినేషన్ చివరి రోజు..!

- రేపు పరిశీలన
- 29 ఉపసంహరణ
- ఆరో రోజు 47 మంది నామినేషన్లు

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా నేడు నామినేషన్ చివరి రోజు.. ఈనెల 18న జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. నెల్లూరు పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు భారీగా నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఒక్కరోజు భారీగా 47 నిమినేషన్లు వేశారు. నేడు నామినేషన్ చివరి కావడంతో మిగిలిన అభ్యర్థులు సిద్ధమ య్యారు. మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ ప్రక్రియ ముగియ నుంది. 26న పరిశీలిన, 27,28 తేదీలు సెలవు. 29న నామినేషన్లు ఉపసంహరణ అదే రోజు గుర్తుల కేటాయింపు ఉంటుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ఘట్టం నేటితో ముగియనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ఈ ప్రక్రియ ముగియనుండడంతో పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేయడానికి సిద్ధమయ్యారు. రేపు నామినేషన్లు పరిశీలన జరు గుతుంది. రాజకీయాల్లో జిమ్ముక్కులు జరు గుతా యని భయంతో అభ్యర్థులు ఒకటి, రెండు నామినేషన్లు దాఖలు చేయడంతోపాటు, కుటుంబ సభ్యుల నుంచి నామినేషన్ల వేయిస్తున్నారు. 29 మధ్యాహ్నం 3 గంటలలోపు ఉప సంహకరణ ఉంటుంది. ఇండిపెండెట్లను బుజ్జగించి ఉపసం హ రించుకోడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుధవారం జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేశారు. సర్వేపల్లి నుంచి టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, ఆయన కోడలు సోమిరెడ్డి శృతి నామి నేషన్ వేశారు. ఆయన అనుచ రులతో వెంటాచలం తరలివెళ్లి నామినేషన్ వేశారు. కందుకూరు నుంచి టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, బిఎస్‌పి నుంచి పి.సత్యనారాయణతోపాటు మరికొందరు నామినేషన్ వేశారు. కావలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పి. కళ్యాణ్, ఇండిపెండెంట్ గా పసుపులేటి సుధాకర్ నామినేషన్‌వే దాఖలు చేశారు. ఆత్మకూరు వైసిపి నుంచి మేకపాటి .

2లో

నామినేషన్ దాఖలు చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి


నామినేషన్ దాఖలు చేస్తున్న మేకపాటి రాజారెడ్డి

రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలి

-ప్రశ్నించేవారిని చట్టసభలకు పంపుదాం..
-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలన్నా.. అడిగే వారు.. ప్రశ్నించేవారు.. ప్రభుత్వాన్ని నిలదీసే వారు కొంత మంది అయినా అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూల్ మాజీ శాసనసభ్యులు ఎం.ఎ గఫూర్ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరంలో జనార్ధన్‌రెడ్డి కాలనీ, జాకీర్ హూస్సేన్, సత్యనారాయణ పురం, జాకీర్ హుసేన్ నగర్ న్యూకాలనీ ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో

2లో

ఓటర్లను అభ్యర్థిస్తున్న సిపిఎం నాయకులు

ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు దుర్మరణం - మరో ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-కావలిరూరల్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన కావలిరూరల్ మండలం, ముసునూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు. .ఏలూరు జిల్లా కొయ్యల గూడెం అశోక్ నగర్ కు చెందిన ఐదుగురు చెన్నయ్‌కు వెళ్లి తిరిగి నెల్లూరు మీదుగా కొయ్యలగూడెంకు కారులో వెళు న్నారు. కావలిరూరల్ మండలం, ముసునూరు టోల్ ప్లాజా వద్ద ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేసి మరో లారీని వేగంగా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.విషయం తెలుసుకున్న రూరల్ సిఐ శ్రీనివాసరావు వారి సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి

ప్రమాదంలో ధ్వంసమైన కారు

గ్యాస్ వినియోగదారుల ఇక్కట్లు..
8లో

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి
8లో

మాజీ ఎంపి 'మేకపాటి'పై కేసు నమోదు
6లో

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

కలెక్టర్ ఎం. హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ ఎం. నారాయణన్ చెప్పారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి అభ్యర్థుల ఖాతాలో ఖర్చులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో నామినేషన్లు వేసిన అభ్యర్థులు క్రిమినల్ కేసులు ఉన్నట్లయితే వార్తా పత్రికల్లో టీవీ ఛానల్ లో మూడుసార్లు సొంత ఖర్చులతో ప్రకటనలు ఇవ్వాలన్నారు. రాజకీయ పార్టీలు స్టార్ క్యాంపైన్లతో ప్రచారం నిర్వహించినట్లయితే వారి ఖర్చులు అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో అపోహలకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలక్ట్రానిక్

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

తనతో ఉండి పనులు చేయుంచుకొని నియోజకవర్గం పలు మండలాల్లో కొందరు వైసిపి నేతలు డబ్బుకు అమ్ముడు పోయి టిడిపికిలోకి వెళ్లి ద్రోహం చేశారని కోవూరు ఎంఎల్ఎ నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లేగుంట పాడు, పోతిరెడ్డి పాలెం లో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. పోతి రెడ్డి పాలెం ఒక పారిశ్రామిక వేత్త తాను పట్టాలు ఇచ్చినప్పుడు పొగిడి ఇప్పుడు టీడీపీ గూటికి చేరడం పట్ల ద్రోహం చేశారన్నారు. ఇలా కొన్ని మండలాల్లో వైసీపీ నాయకులు వేమిరెడ్డి ఇచ్చే డబ్బులకు అమ్ముడు పోయి నమ్మకద్రోహం చేశారన్నారు. కోవూరు లో ప్రశాంతి ప్రచారం లో తన గురించి లేని ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. రాష్ట్రంలో జగన్ సంక్షేమం, కోసం 3కోట్ల రూపాయలు ఇచ్చారన్నారు. అన్ని వర్గాలు వారికి న్యాయం చేసిన ప్రభుత్వం

2లో

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

ఓటమి భయంతో పిచ్చిగా పిచ్చిగా మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్న కుమార్ రెడ్డికి చైతన్యవంతులైన కోవూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేరోజు దగ్గరలోనే ఉందని కోవూరు టిడిపి కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం, పడుగుపాడు స్టాబీడీ కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడారు. ప్రసన్న అవినీతి అక్రమాలను బట్ట బయలు చేశారు. ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి పాపం పండిందని అతనికి ఇవే చివరి ఎన్నికలంటూ హెచ్చరించారు. కమిషన్లు లేకుండా ప్రసన్న ఏ పని చేయడని చివరాఖరికి తన సొంత పార్టీకి చెందిన మున్సిపల్ చైర్పర్సన్ భర్త వెంచర్ వేస్తే ఎకరాకు ఐదు లక్షల కమీషన్ దండుకున్న అవినీతి పరుడని ఆరోపించారు. ప్రసన్న ఆగడాలు భరించలేక ఇన్నాళ్లు అతనికి జై కొట్టిన నాయకులు ఇప్పుడు ఛీ కొడుతూ తమతో వస్తున్నారన్నారు. అభివృద్ధికి అర్థం తెలియని ప్రసన్నకు తెలిసిందల్లా గ్రావెల్ ఇసుక దోచుకోవడమే నన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని తన సామంత రాజ్యంగా మార్చుకొని తాను అక్రమాలను ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ అట్రాసిటీ కేసులు పెట్టే ప్రసన్న పొలిటికల్ లైఫ్‌నకు ఫులుస్టాప్

2లో

ప్రచారంలో మాట్లాడుతున్న టిడిపి కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నేడు నామినేషన్ చివరి రోజు..!

మొదటి పేజీ తరువాయి

నామినేషన్ వేశారు. కోవూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నల్లప రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు నగరం టిడిపి నుంచి నారాయణ కుటుంబం మొత్తం నామినే షన్ వేశారు. పి.నారాయణ, పి రమాదేవి, పి. సింధూర నామినేషన్లు వేశారు. వైసిపి అభ్యర్థులుగా ఖలీల్ అహ్మద్, మహ్మద్ నసీమా నామినేషన్లు వేశారు. నెల్లూరు రూరల్ నుంచి టిడిపి అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నామినేషన్ వేశారు. ఉదయగిరి నుంచి వైసిపి అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్ రెడ్డిలు నామినేషన్ వేశారు. జిల్లా వ్యాపితగా ఎనిమిది అసెంబ్లీ స్థానాల నుంచి 41 మంది 48 నామినేషన్లు వేశారు. ఎంపి స్థానానికి ఐదుగురు నామినేషన్లు వేశారు.నామినేషన్ చివరి రోజు కావడంతో నేడు పెద్ద ఎత్తున దాఖలు కానున్నాయి..

కుటుంబాలు నామినేషన్..!

సార్వత్రిక ఎన్నికల్లో నేటితో నామినేషన్ ప్రక్రియ ముగియనుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు నామినేషన్ వేయడంతో కుటుంబ సభ్యుల నుంచి భారీగా ధరఖాస్తు చేస్తున్నారు. వైసిపి గత పరిస్థితులు గమనించి ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు నామినేషన్లు వేశారు. నెల్లూరులో నారాయణ కుటంబం అంతా టిడిపి అభ్యర్థులు దాఖలు చేశారు. సర్వేపల్లి సోమిరెడ్డి కుటుంబం నుంచి ఇద్దరు వేశారు. ఉదయగిరిలోనూ అదే పరిస్థితి. ఒక వేళ ఎదైనా కారణంతో అధికారులు నామినేషన్‌ను తిరస్కరిస్తే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారు

వైసిపి ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

జగన్‌కే సాధ్యమన్నారు, అధికారంలోకి రాభోతున్నామని ఎంపి గా విజయసాయి రెడ్డిని, ఎమ్మెల్యే కోవూరు అభ్యర్థిగా తనను ఆశీర్వ దించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీవాణి, జెడ్‌పిటిసి కవరగిరి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విస్తృత ప్రచారం

మొదటి పేజీ తరువాయి

పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీరందరు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గొప్పలు చెప్పుకునే ప్రసన్నకు ఎంఎల్‌శ్రీ పదవి ద్వారా ఎంత అభివృద్ధి చేయవచ్చో చేసి చూపిస్తా నన్నారు. తనను కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించావాల్సిందిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

పూజలు నిర్వహిస్తున్న
మానుగుంట మహీధర్‌రెడ్డి

'మానుగుంట' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సం దర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మానికి ఎంఎల్‌ఎ మానుగుంట మహీ ధర్‌రెడ్డి బుధవారం గుడ్లూరు వచ్చారు. నూ తనంగా నిర్మించిన ఆంజనేయస్వామి దేవా లయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలి

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కర్నూల్ మాజీ శాసనసభ్యులు ఎం.ఎ గఫూర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే జెండా ఎర్రజెండా అని, తమ కోసం పనిచేసే అభ్యర్థి ఎవరైనా ఉన్నారా లేదా అని ప్రజలు ఆలోచన చేసి ఎన్నికల్లో అటువంటి వ్యక్తిని గెలిపించేందుకు ఓట్లు వేయాలని పిలుపు నిచ్చారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధికోసం కుటిల ప్రయత్నాలు చేస్తున్న బిజెపికి టిడిపి నాయకులు నేరుగా భజనలు చేస్తుంటే వైసిపి నాయకులు తెరవెనుక భజన చేస్తున్నారన్నారు.ఈ దొంగల కూటమిని ప్రజలు ఎంతకాలం సహించాలని, రాష్ట్రానికి, దేశానికి జరుగుతున్న అన్యాయం, మైనార్టీ ప్రజలు అణిచివేతకు గురవుతున్నారన్నారు. అటువంటి పరిస్థితుల్లో పోరాడే పార్టీ, కష్టజీవుల తరపున నిలబడే పార్టీ, సెక్యూలరిజం కోసం ఉద్యమించే పార్టీ, పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసేవలో మునిగి తేలుతున్నటువంటి కార్యాకర్తలు న్నటువంటి సిపిఎం అభ్యర్థికి ప్రజలు ఓట్లు వెసి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇండియా బ్లాక్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్‌ను గెలిపిస్తే ఆ విధంగా ప్రజల కోసం పని చేస్తారని,పార్టీ గెలుపు సామాన్య ప్రజల విజయంతో సమానమన్నారు. ఇది నెల్లూరుకు మాత్రమే కాదని కొంత మంది గెలిచినా అసెంబ్లీలో మార్పుతీసుకురావడం కోసం, అసెంబ్లీలో ప్రజల తరపున ప్రశ్నించేందుకు ఒక మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం నగర నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారాయణ ఎప్పుడు ప్రజల కోసం పనిచేశారని ప్రశ్నించారు. వేల కోట్ల ఆస్తులను కాపాడుకున్న వ్యక్తి అటువంటి ఆయన తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నది ప్రజాసేవకోసమే అనిచెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి పాలనలో ఇసుక కోసం ప్రజలు ఎన్ని కష్టాలను అనుభవించారో ఆలోచన చేయాలన్నారు. ఇసుక దొరకక, పనిలేక అనేక చోట్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఈ ఆత్మహత్యలకు కారణం వైసిపి అన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్

సిపిఎం నగర నియోజకవర్గానికి పోటీ చేస్తుందన్నారు. పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా కె.రాజు పోటీ చేస్తున్నారన్నారు. నెల్లూరు నగరం అభివృద్ధి కావాలన్నా, చట్ట సభల్లో పేద ప్రజల సమస్యలపై చర్చలు సాగాలన్నా సిపిఎం అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మైనార్టీలను లక్ష్యంగా చేసుకోని వారి మనోభావాలు దెబ్బతినే విధంగా మతం గురించి దుర్మార్గంగా కేంద్ర ప్రభుత్వ నాయకులు మాట్లాడుతుంటే ఎన్నికల కమిషన్ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ప్రజల మధ్యలో చిచ్చు పెట్టే విధంగా , వారిలో భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగించడం సరికాదన్నారు. సిపిఎం సీనియన్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పెద్దలు, యువతీ, యువకులు టిడిపి, వైసిపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించారని, ఈ ప్రాంత ప్రజల పేదరికం పోయిందా అని ప్రశ్నించారు. సిపిఎం నిరంతరం ప్రజాసమస్యలపై పనిచేస్తుందని, ఈ నేపథ్యంలో సిపిఎం , కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులకు అవకాశం కల్పించాలన్నారు. నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ జనార్ధన్‌రెడ్డి కాలనీ ఏర్పడినప్పటి నుంచి సిపిఎం చేసిన సేవలు ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసన్నారు. 1995లో తాను జనార్ధన్‌రెడ్డి కాలనీకి కౌన్సిలర్‌గా పోటీ చేసిన సమయంలో ఈ ప్రాంత వాసులు ఎంతగానో ఆదరించారన్నారు. ఆ ఎన్నికల్లో 1100 ఓట్ల మోజార్టీతో గెలిపించడమే కాకుండా నగర నియోజకవర్గ పరిధిలో అత్యధిక మెజార్టీ సాధించిన ఘనత ఈ కాలనీకే చెందుతుందన్నారు. నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోలు రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, మూలి వెంగయ్య, సిఐటియు అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు, స్థానిక సిపిఎం శాఖ సభ్యులు పాల్గొన్నారు. 40వ డివిజన్‌లో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్, విజయమ్మ, మాల కొండయ్య, శ్రీనివాసులు, గయాజ్, ఎస్‌కె బాషా, ఖాదర్ బాషా, నాగేశ్వరరావు పాల్గొన్నారు. 14,15, 7వ డివిజన్లలోనూ సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

కందుకూరుకు తరలిన వైసిపి శ్రేణులు

గుడ్లూరు : కందుకూరు శాసనసభ స్థానానికి వైసిపి తరపున బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కందుకూరులో జరిగిన ఈ కార్యక్రమానికి గుడ్లూరు మండలం నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు బుధవారంభారీ ఎత్తున తరలివెళ్లారు. భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఉదయం 10 గంటల నుంచి రెండు గంటలపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలిపోతున్న కార్యకర్తలు సందడి చేసుకుంటూ కందుకూరు తరలి పోయారు.

వలేటివారిపాలెం :కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ బుధవారం కందుకూరులో నామినేషన్ వేసిన సందర్భంగా మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు మండల వైసిపి అధ్యక్షుడు పరిటాల విర స్వామి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి వేలాదిమంది నామినేషన్కు తరలి వెళ్లారని తెలిపారు. అయ్యవారిపల్లి నుండి పోలినేని చెరువు గరువుపాలెం కట్లం పాలెం రామలింగాపురం కాకర్ల వారి పాలెం అమ్మపాలెం బంగారక్కపాలెం వ అంకబోలాపురం లింగపాలెం పోలినేని పాలెం ఉప్పలపాడు కొండసముద్రం మండలంలోని నలుమూలల నుంచి భారీగా తరలి వెళ్లారు.

వలేటివారిపాలెం

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -ఉలవపాడు

ఓ వ్యక్తి తనను ఏడాది కాలంగా బెదిరించి అత్యాచారం చేస్తున్నాడని మండలానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై ఉలవపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు ఏడాది కాలంగా వెలిచెర్ల ప్రభాకర్ అలియాస్ లారా అనే వ్యక్తి బెదిరించి తనకు, తన పిల్లలకు హాని తల పెడతానని బెదిరించి బలవంతంగా అత్యాచారం చేస్తున్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కందుకూరు సిఐ దర్యాప్తు చేసి నిందితుడు ప్రభాకర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

చేరుకున్నారు. కారులో ఇరుక్కుని ఉన్న మృతదేహాలను గంటకు పైగా శ్రమించి అతి కష్టంపై బయటకు తీశారు. కావలి డిఎస్‌పి వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతులంతా ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, అశోక్ నగర్ కు చెందిన కళ్యాణి(21) సిరి (30) కుమార్ (53) దుర్మరణం చెందారు. డ్రైవర్ ఎస్‌కె జాలానీ, కుమారిలను వైద్య నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారులో ఇరుక్కపోయిన మృతదేహాలు

ప్రజాశక్తి
గురువారం 25 ఏప్రిల్ 2024

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రచారం చేస్తున్న నారాయణ కుమార్తె శరణు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని లూటీ చేసిందని.. టిడిపి తోనే ప్రజాపాలన సాధ్యమని ప్రతి ఒక్కరూ టిడిపి ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్నారని మాజీ మంత్రి టిడిపి నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె శరణు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బుధవారం 9,11 డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రాన్ని వైసిపి నాయకులు చిన్నా భిన్నం చేశారని, జగన్ ను నమ్మి ఓట్లు వేసిన లక్షలాదిమంది నిరుద్యోగులు దారుణంగా మోసపోయారన్నారు.లోన్ల పేర్లతో మహిళలకు ఇల్లు ఇస్తామని చెప్పి అమాయకులైన మహిళల వద్ద లక్షల రూపాయలు దోచుకున్నా రన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లకు మరమ్మతులు చేయించి ప్రతి పేదవాడికీ అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా దేశం గర్వపడేలా స్మార్ట్ సిటీగా చేస్తామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ప్రతినెలా రూ.1500 ఆర్థిక చేయూతనందిం చనుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతేడాది ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం రూ.15000 రూపాయలు అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించ నుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించేందుకు పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తా మన్నారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు.మరి కొద్ది రోజులు ఓపిక పడితే ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వైసిపి నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. 2019 తర్వాత ప్రజలు ఎలాంటి అభివద్ధి జరగలేదని ఆమె ఆరోపించారు.అర్హులైన అనేకమందికి పింఛన్లు అందడం లేదన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఏవో సాకులు చూపి పథకాలను తొలగిం చడం అన్యాయమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలందరికీ లబ్ధి చేకూరేలా అనేక సంక్షేమ పథకాలను అందిస్తే వైసిపి ప్రభుత్వం వాటిల్ని రద్దుచేసి నిరుపేదలను దారుణంగా మోసం చేసిందన్నారు.సరికొత్త టెక్నాలజీతో నిర్మించిన 47 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారు లకు అందకుండా చేశారన్నారు.ప్రజల కష్టాలు తీరాలంటే తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్నారు.వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి నారాయణ కు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.

మంత్రి 'కాకాణి' ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు. బుధవారం మంత్రి మండలం లోని విలుకానిపల్లి, పొట్లపూడి, కొత్తపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాడిపరిశ్రమ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కాకాణికి మూడు గ్రామాల ప్రజలు డప్పు వాయిద్యాలు, తప్పెట్లు, యువత కేరింతలు, బాణాసంచా కాల్పులతో పెద్ద ఎత్తున మహిళలు విచ్చేసి మంత్రి కాకాణి కి మంగళహారతుల తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వేపల్లి లో వైసిపి తిరుగులేని శక్తిగా తయారైందని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడా మట్టి రోడ్డు కనిపించకుండా సిమెంట్ రోడ్ లు నిర్మాణం చేశామని పేర్కొ న్నారు. సర్వేపల్లి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించామని చెప్పారు. రైతులకు చుక్కల భూముల సమస్యతో పాటు అసైన్మెంట్ భూముల పట్టాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మళ్లీ గెలిపించి

మంత్రి కాకాణికి హారతులు పడుతున్న దృశ్యం

హ్యాట్రిక్ విజయం అందివ్వాలని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ తెలిపారు. బుధవారం మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేప ట్టిన అభివద్ధి పనులు వైసీపీని మళ్లీ గెలిపిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి అపూర్వ స్పంద న కనిపిస్తోందని శంకరయ్య గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు తిరవళ్లూరు ఈశ్వరయ్య, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Order 21 rule 54 Notice

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No.27/2023

O.S.No.501/2021

నాగిరెడ్డి బ్రహ్మయ్య – డి.హెచ్.ఆర్/వాది

ఎదిరి

అడపా రాంప్రసాద్ – జె.డి.ఆర్ / ప్రతివాది

అడపా రాంప్రసాద్, తండ్రి **ఓబన్ రావు,** అడపా వారి వీధి, లింగసముద్రం గ్రామము మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారికి

పై నెంబరు పిటిషన్లో డిక్రీ సొమ్ము రాబట్టుకొను నిమిత్తము మీ స్థిరాస్తి జప్తు చేయుటకు పిటిషన్ వేసి ఉన్నారు. మీకు కోర్టు ద్వారానూ మరియు పోస్టు ద్వారానూ కోర్టు వారి నోటీసులు పంపినప్పటికి మీరు తీసుకొనుటలేదు. కావున పత్రికాప్రకటన జారీ చేయుటకు గౌ॥ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కావున మీరు **తే29-04-2024ది ఉదయం గం॥ 10.30 నిమిషములకు** మీరు స్వతహాగా గానీ, సంపూర్ణ సంజాయిషీ పొందిన అన్ని ప్రశ్నలకు సమాధానము చెప్ప కూడిన ప్లీడరు గారి ద్వారా పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క సంజాయిషీ తెలుపుకోవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. మీరు హాజరు కాకుండా తప్పిన యెడల మీ పరోక్షమున ఈ వ్యాజ్యమును విమర్శచేసి తీర్మానించతగునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేది: 29-04-2024

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
పెట్లూరి రామకృష్ణ మురళి
వాదితరపు న్యాయవాది,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రతి బిడ్డ భవిష్యత్తుకూ భరోసా

ప్రజాశక్తి– నెల్లూరు సిటీ

వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నా భిన్నం చేసిందని.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డకు భరోసా కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్, ఎర్రకట్టలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు అందిస్తారన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భతి అందిస్తారన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలని మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తెలిపారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2వ డివిజన్లో ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు.రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డిలకు మద్దతుగా ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో తోడ్పాటును అందించే విధంగా సంక్షేమ పథకాలు మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల గడప వద్దకు చేరి కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలకు సూచించారు. పేద,మధ్య తరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడుబాటును అందించారు. అమ్మఒడి, రైతుభరోసా, ఫీజు రియంబర్స్మెంట్, ఆసరా, మహిళలకు వడ్డీలేని రుణాలు, 25 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం, ఉదయం 6:00 కల్లా ఇంటివద్దకే పింఛన్, ఇంటి వద్దకే రేషన్ వంటి అనేక సంక్షేమ పథకాలు దిగ్విజయంగా మళ్లీ కొనసాగాలంటే తిరిగి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని ఉందన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని సర్వేపల్లి గ్రామంలో టిడిపి నుంచి వైసీపీలో 150 కుటుంబాలు చేరాయి. వీరికి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి వైసీపీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి రైతులను అడ్డుపెట్టుకొని ధాన్యం వ్యాపారు దగ్గర 50 కోట్ల రూపాయలు ముడుపులు తీసుకున్న విషయం రైతులలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందని రైతు రథంలో గోల్ మాల్,నీరు చెట్టు కింద అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించి రైతు ద్రోహిగా మిగిలిపోయాడన్నారు.

ఇటీవల టీడీపీలోకి వెళ్లిన మత్స్యకార నాయకుడు, కావలి రూరల్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీ సోమయ్యగారి రాంబాబు తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నెల్లూరులో బుధవారం ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు రాంబాబుని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో వైసిపిలో భారీ చేరికలు జరిగాయి. గురువారం ఉమ్మడి కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ కండె శ్రీనివాసులు ఆయన కుమారుడు కండే ఉమా మహేష్ వారి బంధుమిత్రులు 300 మంది స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరిచేందుకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, నెల్లూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ పరిధిలో వైఎస్ఆర్ కాలనీలో మహిళా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో నెల్లూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మహిళలు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కలెక్టర్గా ఉన్నప్పుడు ప్రారంభించిన పొదుపు సంఘాలు గ్రామ సంఘాలు గా మారి 30 వేల కోట్ల రూపాయల లబ్ధి పొందుకుంటున్నాయని తెలియజేశారు. సారా వ్యతిరేక ఉద్యమం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూపకల్పన చేసి పేదల జీవితాలను ఆదుకున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని మహిళలు పిలుపునిచ్చారు.మహిళలు స్వశక్తితో వారి కాళ్లపై వారు ఆధారపడే విధంగా చేసిన ఘనత రాజుకే చెందుతుందని తెలిపారు.నెల్లూరు డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి తెలియజేశారు.

కోలాహలంగా సోమిరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలంలోని ఆర్.ఓ కార్యాలయంలో సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం నామినేషన్ వేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నుంచి బయలుదేరిన సోమిరెడ్డి తొలుత అల్లిపురం గ్రామదేవత చెరుకూరమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గొలగముడికి చేరుకొని వెంకయ్యస్వామి ఆశ్రయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఉదయం 11:18 నిమిషాలకు వెంకటాచలం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసుకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. సోమిరెడ్డి నామినేషన్ వేసే సమయంలో ఆయన పక్కనే తిరుపతి కూటమి ఎంపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, షేక్ అమీర్ భాష, మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఒకరు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో అనుబంధ డిగ్రీ కళాశాలల్లో బుధవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఒకరు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటన తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ ఐదో, ఆరవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 9225 మంది విద్యార్థులు గాను 8435 మంది హాజరయ్యారు. 790 మంది విద్యార్థులు గైర్హాజయ్యారు.మధ్యాహ్నం జరిగిన నాలుగవ సెమిస్టరు పరీక్షలో మొత్తం 6341 మంది విద్యార్థులకు గాను 5976 మంది హాజరు కాగా 365 మంది గైర్హాజరయ్యారు. నెల్లూరు వద్ద ఉన్న శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థి డిబార్ అయినట్లు పేర్కొన్నారు

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
గురువారం 25 ఏప్రిల్ 2024

భర్తల గెలుపు కోసం భార్యల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజక వర్గం శాసనసభ ఎన్నికల్లో భర్తల గెలుపు కోసం భార్యలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి అభ్యర్థులు నియోజకవర్గమంతా ప్రచారంలో తల మొనకలై ఉన్నారు. పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన యాదవులు వారి వారి పద్ధతుల్లో పార్టీ కార్యకర్తలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇద్దరు ప్రచారం ఒక ఎత్తు అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య రెండు నెలలుగా కందుకూరు పట్టణంలోని ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం అమలు చేయబోతున్న పథకాలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. నాగేశ్వరరావుకు ఒక ఛాన్స్ ఇచ్చి చూడమని కోరుతూ అభ్యర్థిస్తున్నారు. నాగేశ్వరరావు తో పాటు ఆయన సతీమణి నిర్వహించే ప్రచారం కందుకూరు పట్టణంలో నాలుగు సార్లు గడపగడపకి తిరగడం అవుతుంది. ఇక వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన యాదవ్ గెలుపు కోసం ఆయన సతీమణి బుర్రా లక్ష్మి కందుకూరు పట్టణంలో ఇంటింటి ప్రచారం సాగిస్తున్నారు. కందుకూరు పట్టణానికి కొద్దిరోజుల కిందటే వీరు రావడంతో ఎన్నికల ప్రచారంలో కొంత వెనకబడి ఉన్నారు. మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణంలో ఒకపక్క నుంచి ప్రచారం చేస్తుండగా మరోవైపు ఆయన సతీమణి లక్ష్మీ గడపగడప ప్రచారం సాగిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి భార్యాభర్తలు ప్రచారం సాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రచారంలో ముందంజలో ఉందని చెప్పాలి. గడిచిన రెండేళ్లుగా ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి ఇన్‌ఛార్జిగా ఉండటంవల్ల బాదుడే బాదుడు,ఇదేమి కర్మ వంటి కార్యక్రమాల పేరుతో ఇంటింటి ప్రచారం చేయడం వంటి కారణాలతో ఆయన ముందంజలో ఉన్నారు.కందుకూరు శాసనసభ్యుల మానుగుంట మహీధర్ రెడ్డి కందుకూరు పట్టణంలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించలేదు. ఆయనకు వైసిపి టికెట్ ఇవ్వకుండా కనిగిరి ఎంఎల్ఏగా ఉన్న బుర్ర మధుసూదన్ యాదవ్‌కు ఇవ్వడం వల్ల వారి కుటుంబం నేరుగా ఎన్నికల ప్రచారంలోకి దిగడంతో వెనుకంజలో ఉన్నారని చెప్పాలి. పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని భార్యాభర్తలిద్దరూ పూర్తి చేయడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతుగా ప్రచారం చేస్తున్న భార్య సౌజన్య

బుర్రా మధుసూదన యాదవ్‌కి మద్దతుగా ప్రచారం చేస్తున్న భార్య లక్ష్మి

నగదు సీజ్

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్‌పోస్ట్ పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు నగదు సీజ్ చేశారు. నెల్లూరు నుండి వాసిలికి వెళ్తున్న కారును ఎస్ఐ నాగార్జున రెడ్డి తనిఖీ చేయగా కారులో ఎటువంటి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్షా 67వేల రూపాయల నగదు స్వాదీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని అన్నారు. రూ.50వేలకు మించి నగదు తరలిస్తే సరైన పత్రాలు చూపించాలని తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన వైసిపి యూత్ లీడర్ వంటేరు నందకుమార్ రెడ్డి మంగళవారం రాత్రి జనసేన బిజెపి తెలుగుదేశం కావలి నియోజవర్గ ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లాస్థాయిలో యూత్‌లో మంచి గుర్తింపు ఉన్న వంటేరు నందకుమార్ రెడ్డి వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్,జిల్లా బీసీ నేత అద్దంకి ప్రభాకర్ (శివ) దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకులపై అసంతృప్తి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆత్మకూరు నియోజవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి బుధవారం నామినేషన్ వేనున్న సందర్భంగా మండలంలో వైసిపి నాయకులు జన సమీకరణ చేశారు. హై కమాండ్ నుంచి నామినేషన్‌కు జనాభా ను తక్కువగా తీసుకురావాలని మండల వైసిపి నాయకులను ఆదేశించారు. నామినేషన్‌కు వెళ్లడానికి సిద్ధంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు హైకమాండ్ తక్కువ మందిని తీసుకురావాలని ఆదేశించారని మండల వైసిపి నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులకు తెలియజేశారు. ఆలస్యంగా నాయకులు చెప్పడంతో తమకెందుకు చెప్పడం అని నిలదీశారు. ద్వితీయ శ్రేణి నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

సార్వత్రిక సంగ్రామం

పలుచోట్ల టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ప్రజలను విజ్ఞప్తి చేశారు. బుధవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, జనసేన కావలి ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, బిజెపి నేత సివిసి సత్యం, నాయకులు, కార్యకర్తల తో కలసి ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు బీద రవిచంద్ర, కావ్య క్రిష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వంటేరు వేణుగోపాల్ రెడ్డిల కలయిక అద్భుతమని, నిజాయితీ గల నాయకులని ప్రజలు కొనియాడారు. గడపగడపలో వారికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవరాత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక ఎంఎల్ఎ అరాచకాలు అంతమొందించ డానికి టిడిపికి ఓటు వేయాలన్నారు. రెండు సార్లు ఎంఎల్ఎగా గెలిచిన ప్రతాప్‌రెడ్డి ఏమి చేశారో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, అరాచక పాలనకు ముగింపు పలకడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడపడానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపికి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బాసాయివిఠల్ పాల్గొన్నారు.

కావలిలో టిడిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు చేస్తారని ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె కైవల్య రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమె సోమశిల గ్రామంలో సోమశిల మాజీ సర్పంచ్ ఉప్పల విజయ్ కుమార్, సోమశిల మాజీ ఎంపిటిసి టిడిపి నాయకులు యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలిత సోమశిల శివాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినిమా హాల్ సెంటర్ నుంచి వినాయక గుడి వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు ప్రజలకు ఆమె వివరించారు. ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత, తెలుగుదేశం నాయకులు గువ్వల పెంచలయ్య, ముక్కు పుల్లయ్య, జిలాని, పొంగూరు మురళి, కె.నరసింహులు, ముక్కు నాగరత్నం, పార్థసారధి నాయుడు, పిండికి శ్రీను, పోకల శ్రీనివాసులు రెడ్డి, జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, ఉదయగిరి శ్రీకాంత్, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వుడ్‌హౌస్‌పేట, తరుణవాయి, చెన్నవరప్పాడు, తలుపూరు పాడు గ్రామాలలో బుధవారం టిడిపి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సంగం మాజీ సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వంగల్లు మాజీ సర్పంచ్ రఘురామయ్య, వంగల్లు సర్పంచ్ రఘురామయ్య, మాజీ జెడ్‌పిటిసిలు శేఖరయ్య, టిడిపి మండల కన్వీనర్ గొల్లపల్లి శ్రీనివాసయాదవ్, శ్రీనివాసులరెడ్డి, యు శ్రీనివాసులు, కాకు మధుసూదన్‌యాదవ్, మహిళాధ్యక్షురాలు మంజులనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో యువత భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆత్మకూరు టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపు కోసం నాయకులు 15వ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పులిమి శైలజ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, షేక్ సర్దార్, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కనిపించని జలకళ..

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం రైతులకు ఉచిత బోర్లు వేసేందుకు తెచ్చిన వైసిపి జలకళ పథకం అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్నట్లుగా సాగుతోంది. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారోలేదో తెలీదు. వైఎస్ఆర్ జలకల పథకం మండలంలో మందకొడిగా సాగుతోంది. దీంతో రైతులలో జలకళ పథకం పై తీవ్ర నిరాశ నెలకొంది. రెండున్నర ఎకరాలు ఉన్న రైతులకు ఉచిత బోరు మోటర్ వేసేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది. ఒక రైతుకు రెండున్నర ఎకరాలు ఉంటే అర్హులు లేకపోతే ఇద్దరు ముగ్గురు రైతులు కలిసి కూడా బోరువేయించుకునే అవకాశం కల్పించింది. ఈ పథకంలో నిబంధనల ప్రకారం బోర్లు వేసేందుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. మెట్ట ప్రాంతంలో వేల ఎకరాలకు పైగా సాగుభూమి ఉంది. ఇప్పటికీ బోర్లు లేక పంటలు సరిగా పండని పొలాలు అనేకం ఉన్నాయి. చాలా మంది రైతులు నీటి గుంటలలో, పక్క రైతుల బోర్ల నుంచి సాగు నీరుతీసుకుని పంటలు పండిస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం కింద ఉచిత బోర్ల పథకం మండలంలోని రైతులు సొంతంగా బోర్లు వేసుకునేందుకు ఉత్సాహం చూపించారు. మండల వ్యాప్తంగా ఉన్న సన్న చిన్న కారు రైతులు వైఎస్ఆర్ జలకళ లో భాగంగా వేసే ఉచిత బోర్లకోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు.300 అడుగుల లోతు వరకు ఈ బోర్లు వేసే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మంచిదైన పుటికి రోజులు గడిచిపోతున్నా బోర్లు మాత్రం వేయని పరిస్థితి నెలకొంది.బోర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు ఎదురు చూస్తున్నారు. బోర్లు వేసేందుకు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు.బోర్లు వేసేందుకు పెద్ద ఎత్తున రైతులు ముందుకు వచ్చినా పథకం అమలు మాత్రం ముందుకు సాగడం లేదు. ఈ ఉచిత బోర్లు వేయడం ద్వారా ఎస్‌సి, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఎంతో మంది రైతులకు మేలు జరుగుతుంది. అటువైపు అడుగులు మందకొడిగా పడుతున్నపరిస్థితి ఉంది.

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి-కావలి

ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలోని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా పొదలకూరి కళ్యాణ్ బుధవారం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్.డి.ఒ. వి.కె. శీనా నాయక్‌కు దాఖలు చేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన్నట్లు తెలిపారు. కావలి నియోజకవర్గ సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ, సిపిఐ ఎంఎల్ పార్టీలు దళిత సంఘర్షణ సమితి మద్దతుతో ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున ప్రతి గడప గడపకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తనను, నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజును అధిక మెజారిటీతో గెలిపిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల సురేష్ రెండోసెట్ దాఖలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రెండో సెట్ దాఖలు చేస్తున్న కాకర్ల సురేష్

ఉదయ గిరి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఈనెల 22వ తేదీ అట్టహాసంగా భారీ జన సందోహం నడుమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం సమయంలో ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు కాకర్ల సురేష్ రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రణీత, ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న, ఇతర నాయకులు ఉన్నారు.

ఉదయగిరిలో 3 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఏడవ రోజు బుధవారం మూడు నామినేషన్లు రెండు పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొదటిగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ఎన్ వెంకటేశ్వర్లు, వైసిపి అభ్యర్థులుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి అభినవ్ రెడ్డి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

కావలిలో 6 నామినేషన్లు

ప్రజాశక్తి - కావలి

కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం 6 నామినేషన్లు దాఖలయ్యాయని కావలి రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఒ. వి.కె. శీనానాయక్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా వాయిళ్ల తిరుపతి, పోకల రఘువర్మ నామినేషన్లు వేశారు. మరో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ తన 2వ సెట్ నామినేషన్ వేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పొదలకూరి కళ్యాణ్ తన నామ పత్రాలు అందజేశారు. జైభారత్ నేషనల్ పార్టీ అభర్థి ముప్పసాని నరేంద్ర తన 2వ సెట్ నామినేషన్ అందజేశారు. జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా మైనంపాటి ఏసురత్నం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ఆత్మకూరులో 5 నామినేషన్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా ఏడవ రోజు ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు నామినేషన్లు దాఖలు చేశారు. నాగసాయి రామ నారాయణరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. సయ్యద్ షుకూర్ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరపున నాలుగు సెట్లు దాఖలు చేశారు. దానిరెడ్డి రామనారాయణరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేశారు. మేకపాటి పృథ్వీకుమార్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.మధులతకు అందజేశారు.

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి నియోజకవర్గంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరందుకుంది. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి, సిరిపురం, చలంచర్ల, పంచాయతీలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎంఎల్ఎ రామిరెడ్డికి కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి నాయుడు, మహిళలు గ్రామస్తులు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజల ఆదరణ అభిమానానికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని, మీరు చూపించిన ప్రేమ ఎప్పటికీ గుర్తు పెట్టుకొని, గ్రామాన్ని అభి వృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డిని, మూడోసారి ఎంఎల్ఎగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, చిమ్మిలి అంకబాబు, మాజీ సర్పంచ్ బలరాం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

రూరల్ ప్రాంతంలో రామిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని ఆనెమడుగు పంచాయతీ బైనేటివారిపాలెంలో ఎంఎల్ఎ సతీమణి ఆదిలక్ష్మి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ద్వారా అందిన పథకాలు ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తూ వారి సమస్యల గురించి ఆరా తీస్తూ పరిష్కారాలపై వివరణ ఇస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కావలి జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, ఎఎంసి చైర్మన్ ప్రసాద్ యాదవ్, సర్పంచ్ రంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : వైసిపితోనే అభివృద్ధి సాధ్యమని నల్లపరెడ్డి పూజిత రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మొత్తలు గ్రామంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సతీమణి నల్లపరెడ్డి గీతారెడ్డి, కోడలు నల్లపరెడ్డి పూజితరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కరపత్రాలను అందజేసి జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా వారికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, గుణపాటి సురేష్ రెడ్డి, ఎస్‌కె జలీల్, బందీల వెంకట రమణయ్య, ముంగర వెంకటేశ్వర్లు, నరసాపురం సర్పంచ్ తాత సురేంద్ర, యందేటి సురేంద్ర, దేవిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే అంకితం..

ప్రజాశక్తి-ఉదయగిరి

నామినేషన్ అనంతరం మాట్లాడుతున్న మేకపాటి

తనకంటూ ఏ బాధ్యతలు లేవని ప్రజల సేవకే తానున్నానని తన బాధ్యతలాన్నీ తన పిల్లలకు అప్పజెప్పానని ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఆయన తనయుడు అభినవ్ రెడ్డితో కలిసి భారీ ర్యాలీగా జనసందోహంతో తరలి నామినేషన్ అనంతరం మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం ఎంత చేసినా తక్కువేనని చేయాల్సిన అభివృద్ధి ఎంతో ఉందని, ఇప్పుడు ప్రజల ఆధారాభిమానాలు చూసి అర్థమవుతుందన్నారు. ఏ విషయమైనా రాత్రి పగలు ఏ టైం ఎప్పుడొచ్చినా మీ సమస్యలు తీర్చేందుకు సిద్ధంగా ఉంటానని హామీనిచ్చారు. 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం ఉదయగిరిని అంటిపెట్టుకొని ఉందన్నారు. అందుకే ప్రజలు మా కుటుంబంపై అపారమైన అభిమానాన్ని పెంచుకున్నారని, వారి అభిమానమే తమను గెలిపిస్తుందని వివరించారు. జరగనున్న ఎన్నికల్లో విజయం మాదే గెలుపు తమదే అని మరల ముఖ్యమంత్రి జగనేనని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, అల్లూరి రాజు, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, యువ నాయకులు కల్లూరి రాజారెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

మేకపాటి నామినేషన్

ప్రజాశక్తి-ఉదయగిరి

నామినేషన్ వేస్తున్న మేకపాటి అభినవ్‌రెడ్డి

ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు యువనేత అభినవ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం మర్రిపాడు మండలంలోని తమ స్వగ్రామం బ్రాహ్మణపల్లి నుండి భారీ ర్యాలీతో బయల్దేరి వెంకటంపేట ఆంజనేయస్వామి ఆలయంలో దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు మేళ తాళాలతో ఊరేగింపుగా బయల్దేరి దాఖలు చేశారు. తన కుటుంబంపై నమ్మకం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకునేందుకు వేయలేదుగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు పేరుపేరునా తెలిపారు. మీరు చూపించే ఈ ఆదర అభిమానమే ఉదయగిరి దుర్గంపై వైసిపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, దుగ్గిరెడ్డి గురువారెడ్డి, అల్లూరి రాజు, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బిట్రగుంటకు రైల్వేప్రాజెక్టు తీసుకొస్తాం..

ప్రజాశక్తి బిట్రగుంట

బిట్రగుంటలో రైల్వే ప్రాజెక్టును తీసుకువచ్చే బాధ్యత తమదని కావలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చెంచులక్ష్మీపురంలో ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో అనేకసార్లు మాట్లాడమని వెల్లడించారు. లిటిల్ ఇంగ్లాండ్‌గా పిలుచుకునే బిట్రగుంటలో రైల్వే ప్రాజెక్టులు తీసుకురావడం వల్ల దాదాపు 5వేల మందికిపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, దాంతోపాటు బోగోలులో రైల్వే వంతెన నిర్మాణానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసుకోగల సత్తా తమకు ఉందన్నారు. ప్రజల పక్షాన నిలబడుతున్నామని, ప్రజలే తమను గెలిపించుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము గెలుపొందాక తమ సొంత నిధులతో పాటు, ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి పై ప్రత్యేక దృష్టి పెడతామని వెల్లడించారు. గెలిచిన వెంటనే తమ మేనిఫెస్టోను అమలు చేస్తామని వెల్లడించారు.

మేకపాటి విక్రమ్‌రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఆత్మకూరు చరిత్రలో ఇది సరికొత్త అధ్యాయం మేకపాటి విక్రమ్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో జన ప్రభంజనం నామినేషన్ చేసేందుకు మేకపాటి విక్రమ్‌రెడ్డికి అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. తొలుత బ్రాహ్మణపల్లిలో తల్లిదండ్రుల ఆశీర్వాదం అందుకున్న అనంతరం బ్రాహ్మణపల్లిలోని రామాలయం, గంగమ్మగుడిలో పూజలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పంట వీధిలోని అంకమ్మ మాను వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆర్‌ఓ కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి సత్యమణి మేకపాటి కీర్తి, చేజర్ల జెడ్‌పిటిసి పీర్ల, పార్థసారథితో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.మధులతకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆత్మకూరు నియోజకవర్గంలో తమ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఈరోజు జరిగిన నామినేషన్‌కు వచ్చిన ప్రజాస్పందనతో వారి ప్రయత్నాలన్నీ బెడిసి కొట్టినట్లుగా అయిందన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజల ఆశీర్వాదం వైసిపికే ఉందన్న విషయం మరోసారి స్పష్టమైందని ప్రజలందరి ఆశీర్వాదంతో మళ్లీ ఆత్మకూరు శాసనసభ్యునిగా గెలుపొంది ప్రజల కోసం ఈ ఐదు సంవత్సరాల కాలంలో చేస్తానని మాట ఇచ్చిన ప్రత్యేక గ్రామ మేనిఫెస్టోను వివరించారు. ఇంకా పెండింగ్లో ఉన్న ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు అభినందన చూపిస్తామని ఇందుకోసం ముందు నుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధిని చూపిస్తామని తెలిపారు. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ప్రతిపక్ష నాయకుడు కనీసం మన ప్రాంత ప్రజలకు అవసరమైన నీటిని కూడా గట్టిగా అడిగి తెచ్చుకోలేక పోయారన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా ప్రతి అభివృద్ధిని తప్పకుండా పూర్తి చేస్తామని, ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించి అధికారంలోకి తీసుకురావాలన్నారు. నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

'బుర్రా' నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ నామినేషన్ వేడుక బుధవారం కోలాహలంగా సాగింది. వేలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల కేరింతల మధ్య బుర్రా కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 22వ తేదీన ఒకసెట్ నామినేషన్ దాఖలు చేసిన బుర్రా బుధవారం అధికారికంగా పార్టీ మరోసెట్ నామినేషన్ వేశారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా చేపట్టిన ఈ ప్రదర్శనలో కందుకూరు పుర వీధులు జనంతో కిక్కిరిసి పోయాయి. పార్టీ కార్యాలయం నుంచి పామూరు బస్టాండ్, ఏరియా హాస్పటల్, అంకమ్మతల్లి దేవాలయం, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగింది. బుర్రా మధుసూదన్ యాదవ్, పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రదర్శనలో పాల్గొని ప్రచార వాహనం నుంచి ప్రజలకు అభివాదం చేశారు. దీంతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. ప్రదర్శన అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్న బుర్రా, ఆయన సతీమణి లక్ష్మి. కుమారులు వెంకటసాయి, లక్ష్మీనారాయణలతో కలిసి నామినేషన్ పత్రాలను సబ్ కలెక్టర్ విద్యాధరికి అందజేశారు. బుర్రాతో పాటు ఆయన సతీమణి లక్ష్మి మద్దతుగా ఒక సెట్ నామినేషన్ వేశారు.

వైసిపి తరఫుననామినేషన్ వేస్తున్న బుర్రా మధుసూదన్‌యాదవ్

బిసిలతో సమావేశం

ప్రజాశక్తి-కొండాపురం

తెలుగుదేశం పార్టీకి బిసిలు వెన్నెముక అని మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్ అన్నారు. బుధవారం సత్యవోలు పంచాయతీలో టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల వెంకట్, చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బిసి ఎస్‌సి ఎస్‌టి మైనారిటీలే కీలకమని, ఈ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు రానున్న ఎన్నికల్లో ఆయా సామాజిక వర్గాల ఓటర్లను చైతన్యపరిచి పార్టీకి ఓటు బ్యాంకును తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం గవర్నమెంట్లో బిసిలు ఎస్‌సి ఎస్‌టిలు ఎంతో లబ్ధి పొందారని వైసిపి గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సామాజిక వర్గాలన్నీ ఎంతో నష్టపోయాయరని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకారం, రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షుడు రంజన్ రాఘవేంద్ర, టిడిపి సీనియర్ నాయకుడు గద్దె రాఘవయ్య, మందపల్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై డిసిపల్లి వద్ద బుధవారం ట్రాక్టర్‌ను బైక్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఆత్మకూరు 3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గౌస్‌బాషా కుమారుడు తోహీద్ ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. వాహనం నడుపుతున్న తోహీద్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. కౌన్సిలర్‌కు ఒక్కరే కుమారుడు అతని మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పొగాకు బేళ్ల కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 448పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 371పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 72పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్38ఎన్ బి32సిఆర్ 01, ఆర్ ఆర్ 01ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 05పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠధర 280కాగా కనిష్ఠ ధర రూ.219, సగటు ధర రూ.247.29 నమోదు కాగా, వేలంలో 16మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

జనసేన అధ్యక్షుడి నియామకం

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆత్మకూరు నియోజవర్గ జనసేన ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ మండలంలోని పడమటి కంభంపాడు గ్రామానికి చెందిన ఉదయగిరి రవిని జనసేన మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన ఉదయగిరి రవిని తెలుగుదేశం, బిజెపి, మిత్రులు అభినందించారు.

ఎంఆర్‌పిఎస్ ప్రచారం

ప్రజాశక్తి-కావలి రూరల్

మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కావలి మండల పరిధిలోని చలంచర్ల గ్రామంలో బుధవారం టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల అభివృద్ధి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్‌సి వర్గీకరణ ఎన్‌డిఎ కూటమి బిజెపి, జనసేన, టిడిపితోనే సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ప్రసార కమిటీ కోఆర్డినేటర్ గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఇన్‌ఛార్జి అక్కిలగుంట ఏసురత్నం మాదిగ, కో ఇన్‌ఛార్జులు ఏసుపోగు, జయరాజు మాదిగ, చేవూరి కిరణ్ మాదిగ, ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి కత్తి శివయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న బిటిఎ రాష్ట్ర నాయకులు ఆర్ వెంకటేశ్వర్లు

విద్యార్థుల శ్రేయసుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బి.టి.ఎ. రాష్ట్ర నాయకులు చిట్టేటి.రమేష్, పల్లం.వేణుగోపాల్, ఆదినారాయణ, ఆర్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆత్మకూరు డివిజన్ ప్రాంతీయ విద్యా సదస్సు బిటిఎ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిటిఎ రాష్ట్ర నాయకులు చిట్టేటి రమేష్, పల్లం వేణుగోపాల్, ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మారుతున్న నూతన పాఠాలకు అనుగుణంగా విద్యార్థులకు పాఠాలు బోధించాలన్నారు. ఆత్మకూరు డివిజన్లో బిటిఎ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీన ఉపాధ్యాయ కుటుంబ భరోసా కార్యక్రమాన్ని ప్రథమంగా నెల్లూరులో ప్రారంభించామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ ఉపాధ్యాయులు బిటిఎ కుటుంబ భరోసా పథకంలో సభ్యత్వం పొందడం ద్వారా బాధిత కుటుంబాలకు చేయూతనివ్వవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మహిమలూరు, బట్టేపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.అంకయ్య, ఇ.పెంచలయ్య, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు, మాన ప్రసాద్, కుటుంబ భరోసా కార్యక్రమ కార్యదర్శి రఘు, ట్రెజరర్ ప్రసాద్, బిటిఎ మహిళా కార్యదర్శి ఆర్.భాగ్యమ్మ,కందుకూరు కావలి,నెల్లూరు డివిజన్ బిటిఎ నాయకులు అనంతసాగరం, ఎ.ఎస్.పేట, మర్రిపాడు, ఉదయగిరి, చేజర్ల, సంగం మండలాల బిటిఎ నాయకులు ఆత్మకూరు మండలం బి టి ఎ నాయకులు రొట్టె వెంకటేశ్వర్లు, బట్టు.సుధాకర్ బత్తల.బాలయ్య, కె.నాగేంద్ర, డాక్టర్.ఎం. ప్రసాద్, కె.ప్రభుకుమార్, మాజీ బిటిఎ నాయకులు పాణెం. పెంచలయ్య, ఎం.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి మోటార్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఒ వెంకటకృష్ణకుమారి

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపిడిఒ తోట వెంకటకృష్ణ కుమారి అన్నారు. వరికుంటపాడులో రిపేరుకు గురైన రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించి వెంటనే రిపేరు చేసి ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని సర్పంచ్ దిలీప్ కుమార్‌కు సూచించారు. ఎస్‌టి కాలనీలో రక్షిత మంచినీటి పథకం వద్ద నిల్వ ఉన్న మురుగునీటిని పరిశీలించి మురుగు నిలవ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అండర్వారి పల్లెలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కేంద్రం వద్ద ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆమెవెంట ఆర్డబ్ల్యూఎస్ ఎఇ నిస్సి, సర్పంచ్ దిలీప్ ఉన్నారు.

మాజీఎంపి మేకపాటిపై కేసు నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని అల్లంపాడులో ఇటీవల నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకట రమణమ్మను మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి కులం పేరు ప్రస్తావించ డంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల కాలంలో ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ఆమె టిడిపి చేరారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఆమెపై మేకపాటి ఆగ్రహించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని అధికారుల ఆదేశాలతో ఆయనపై మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో బుధవారం పలు ప్రాంతాల నుండి పలువురు టిడిపి నాయకులు ఎంఎల్ఎ సమక్షంలో వైసిపి పార్టీలో కావలి టౌన్ 1వార్డులో వైసిపి నాయకులు పులి చక్రపాణి అయన సతీమణి పులి రజని ఆధ్వర్యంలో ముదురుపాడు 1 వార్డ్ టిడిపికి చెందిన అక్కిలగుంట రమేష్‌ని వారితో పాటు 200 కుటుంబాలకు ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముస్లిం మైనారిటీ నాయకులు కాప్పన్, తాప్యాన్ ముస్లిం మైనారిటీ నాయకులకు సంబంధించి షేక్ సిరాజ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఆకర్షితులై బుధవారం ఎంఎల్ఎ అధ్యక్షతన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. కరోనా కష్టకాలంలో ముస్లిం మైనార్టీ సోదరులు చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించారని ఎవరు చేయలేని సేవను వారు చేశారని జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు పేర్కొన్నారు. పాతూరు నుండి పలువురు యువకులు టిడిపిని వీడి, వైసిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలో బుర్రా నిరంజన్, కె.రవి, పి.సాయి, శ్రీనివాస్, యజ్ఞేష్, నాని, చింటులు చేరారు. వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, ఆత్మకూరు కలగయ్య, దుంప భాస్కరరెడ్డి, గోవిందరెడ్డి, చల్లా రవిలు పాల్గొన్నారు.


కండువాలు కప్పుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

పలుచోట్ల టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి మండలంలో వైసిపికి మరో షాక్ తగిలింది. పడమర గుడ్లదోన గ్రామం నుండి సుమారు 30 కుటుంబాలు కలిగిరి మండల కన్వీనర్ బి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టం రవీంద్రబాబు చారిటబుల్ ట్రస్ట్ అధినేత తూర్పు గుడ్లదోన ఉప సర్పంచ్ పట్టం రవీంద్రబాబు, కాలపనేని వెంకటరమణయ్య తాళ్లూరు రమేష్ సారధ్యంలో వింజమూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబం పాలన చేస్తుందని ఎన్నికల సమయంలో మాత్రమే ఓటర్లు గుర్తుకొస్తారని మిగిలిన సమయంలో వ్యాపారాలు చూసుకుంటారు తప్ప ఈ మెట్ట ప్రాంతాన్ని పట్టించుకో లేదన్నారు. గత 40 సంవత్సరాలుగా సాగు, తాగునీరు తెస్తామని చెప్పారు తప్ప ఇప్పటివరకు ఏమీ సాధించింది లేదన్నారు. పురిటి గడ్డపై మమకారంతో విలాస వంతమైన జీవితాన్ని వదులుకొని గత రెండు సంవత్సరాలుగా ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా 29వేల మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసినవారు, ఇప్పటివరకు లేరన్నారు. ప్రతిరోజు సుమారు 700మంది ఆకలి తీర్చిన నేత కాకర్ల సురేష్ అని కొనియాడారు. మహిళల కోసం బ్యూటీషియన్ కోర్సులు కుట్టు మిషన్ల శిక్షణ ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించారన్నారు. నియోజకవర్గంలో ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని వారి ఇంట ఆపద్భాంధవుడుగా కాకర్ల నిలిచారని తెలిపారు. ఎంతోమందికి పెళ్లి కానుకలు అందజేశారన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 150 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పారద్రోలిన నేత నెల్లూరు ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అటువంటి వారి నాయకత్వంలో పనిచేసి మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో వైసిపిని వీడి టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. టిడిపి అభ్యర్థులైన కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి అత్యధిక మెజార్టీతో గెలిపించి, నారా చంద్రబాబు నాయుడునుని ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు.

పార్టీలోకి చేర్చుకుంటున్న కాకర్ల సురేష్

పడమరగుడ్లదోన పంచాయతీ నుండి సర్పంచ్‌గా పోటీ చేసిన ముల్లంగి రాధాకృష్ణ సారధ్యంలో 30 కుటుంబాలు నడిచాయి. వారందరూ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మండల కన్వీనర్ చీమల తాతయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఉసా మాల్యాద్రి, యూనిట్ ఇన్‌ఛార్జి పట్టం వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్ బొట్ల రాధయ్య, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ 6వ వార్డు వైసిపి పంచాయతీ మెంబర్ బొంతా సుధీర్, ఎం.జయకుమార్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బుధవారం వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, టి.శ్రీధర్, మాజీ ఎంపిపి పి.శ్రీనివాసులు, కోవూరుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు నాటకరాని రంగయ్య సమక్షంలో వీరు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి లేదని, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆయన మంచితనం చూసి టిడిపిలో చేరామని, భారీ మెజారిటీతో టిడిపి అభ్యర్థులను గెలిపిస్తామన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ముస్తాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ ముద్దులూరు సంజీవరాజు టిడిపి రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో పార్టీలో చేరారు. సంజీవ రాజుకు పార్టీ కండువా వేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజాశక్తి-అల్లూరు మండల పరిధిలోని తూర్పు గోగులపల్లిలో వైసిపి సర్పంచ్ తోట మహాలక్ష్మి వారి భర్త మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తోట శ్రీనివాసులు నేడు టిడిపిలో చేరారు. తూర్పుగోదావరి పల్లి వార్డ్ సభ్యులు వారితోపాటు దాదాపు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ నేడు వైసిపికి అనేక మంది పెద్దలు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషమని తోట శ్రీనివాసులు సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో ఉండి వైసిపిలోకి వెళ్లడం, ఈనాడు తిరిగి మళ్లీ తెలుగుదేశం పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డి, బీద గిరిధర్, ఊటు శ్రీకాంత్ బండి శ్రీనివాసరెడ్డి, అరగల రమణయ్య, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 25 ఏప్రిల్ 2024

సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కావలి

శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాల వెంగళరావు నగర్‌లో పనిచేస్తున్న హిందీ టీచర్ కె.విజయలక్ష్మి, ఇంగ్లీషు టీచర్ షేక్.సాబిరా బేగమ్ వారివారి సబ్జెక్టులలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో వారికి ఘన సన్మానం చేశారు. అలాగే తెలుగులో నూటికి తొంబైకి పైగా పది మంది సాధించడంతో విశేష కృషి చేసిన వై.రజినిని ఘనంగా సత్కారం చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని సిహెచ్.జాహ్నవి, ఎస్ఎస్‌సి ఫలితాలలో 577 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలోనూ మున్సిపల్ పాఠ శాలలలో మూడవ స్థానంలో నిలిచింది. షేక్.కరీష్మా 541లతో ద్వితీయ స్థానం, బి.దివ్య 526 మార్కులతో తృతీయ స్థానంలో 525 మార్కులతో సయ్యద్.ఫిరోజ్ నాల్గవ స్థానంలో నిలిచారు. వారిని అభినందనలు తెలియజేస్తూ తల్లిదండ్రుల సమక్షంలో జ్ఞాపికలు బహుకరణ చేశారు. పాఠశాలలో ఇంతటి ఫలితాలు సాధించుటలో విశేష కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను ప్రతిఒక్కరూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

టిడిపిలోకి మరిన్ని వలసలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలువురు టిడిపి వైపు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని.. మరిన్ని వలసలు మొదలవుతాయని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. స్థానిక మాగుంట లేఅవుట్ లోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో బుధవారం వారి సమక్షంలో ప్రముఖ కాంట్రాక్టర్, ఆదాల ప్రభాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు ఏమ్.సంజీవరాజు, ఓబుల్ రాజు, తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానిం చారు. ప్రజలకు చేసిన సేవే ఎన్నికల్లో గెలిపిస్తుందన్నారు. ప్రజలు సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారని అందుకే టిడిపికి పట్టం కట్టేందుకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

వైసిపిలో గిరిజన కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 25వ డివిజన్లోని బుజబుజ నెల్లూరు సమతా నగర్, వికలాంగుల కాలనీ, భగత్ సింగ్ కాలనీలకు సంబంధించి 70 గిరిజన కుటుంబాలు గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిరిజన సోదరులకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తుపెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించి పార్టీలో చేరుతున్న గిరిజన కుటుంబాల వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ భవిష్యత్తులో వారందరికీ అన్నివిధాలా అన్నివేళలా అండగా భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కండువాకప్పి సాదరంగా పార్టీలోకి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానిం చారు.

ముస్లిం ప్రయోజనాలు కాపాడేది వైసిపియే

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముస్లిం మైనార్టీల ప్రయోజనాలు కాపాడేది జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసిపి మాత్రమేనని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయ సాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవా రం నెల్లూరు సిటీ, 42వ డివిజన్ లో మన్సూర్ ఆర్చ్ వద్ద ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ నెల్లూరు చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన సాధారణ వ్యక్తికి టికెట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు. ఈ మేరకు ముస్లిములకు జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతను ముస్లిం మైనార్టీ ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రత్యర్థి కూటమి పార్టీలు, తెలుగుదేశం,జనసేన, బీజేపీ మిమ్మల్ని మభ్యపెట్టాలని చూస్తోం దన్నారు. కోట్లు కుమ్మరించి ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తోందన్నారు. వారి అవసరాలు తీరాక తేదేపా ఎలాగూ


మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ఉండదన్నారు.యూనిఫాం సివిల్ కోడ్ త్వరలో రాబోతోందని, ఆ బిల్లుతో ముస్లిం ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. బీజేపీతో జతకట్టిన తేదేపా, జనసేన పార్టీలు ఆ బిల్లుకు మద్దతు ఇచ్చే అంశంపై తమ వైఖరేంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రత్యర్థి తెదేపా అభ్యర్థి నారాయణకు బిల్లుపై తమ పార్టీ వైఖరేంటో స్పష్టం చేయా లంటూ నిలదీయాలని పిలుపు నిచ్చారు. బిల్లుపై అన్ని మతాల ఏకాభిప్రాయం కుదిరితే తప్ప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ బిల్లుకు ఎట్టి పరిస్థితిల్లోనూ మద్దతు తెలపదని స్పష్టం చేశారు. అన్ని కులాలు, అన్ని మతాల ప్రయోజనాలు కాపాడటమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు.వివిధ సంక్షేమ పథకాల కింద నగదు బదిలీ ద్వారా 42 వ వార్డులో ప్రజలకు రూ.50 కోట్లు అందించారన్నారు. సీసీ రోడ్లు వేయించామన్నారు. రానున్న ఐదేళ్లలో డివిజన్ లో అనేక మౌలిక సదుపాయాలు అభివద్ధి చేస్తామన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాలంటే జగన్‌ను మళ్లీ సిఎంగా గెలిలిపించుకోవాలన్నారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బడా వ్యాపారాల్లో మునిగితేలుతున్నారని, వారికి ప్రజల బాగోగులు పట్టించుకునే సమయం ఉండదన్నారు. నెల్లూరు సిటీ నుంచి అతి సామాన్యుడు, అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండే వైఎస్సార్సీపీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కు ప్రజలు గెలిపించుకోవాలని కోరారు.

వ్యాపారులకు ప్రశాంత వాతావరణం కల్పిస్తాం..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

రాష్ట్రం బాగుపడాలంటే అందుకు ఒక్కటే మార్గమని శాంతి భద్రతలు సక్రమంగా ఉండాలని వ్యాపారస్తు లందరూ ప్రశాంతమైన వ్యాపా రాలు చేసుకోవాలని...మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు నగరం 6వ డివిజన్.. స్టోన్ హౌస్ పేట ఎంట్రన్స్...వుడ్ హౌస్ సంగం..ఆత్మకూరు బస్టాండ్ కాలువ

ప్రచారంలో మాజీమంత్రి నారాయణ

పక్కన తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన ప్రచార ర్యాలీ నిర్వహించారు. డివిజన్‌లో పర్యటిస్తూ...మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని , 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులేనన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, ఎండ్ టూ ఎండ్ రోడ్లు, బారా షహీద్ దర్గా, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, పార్కులు ఇలా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు.

విక్రమ్‌రెడ్డి నామినేషన్లకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు: ఆత్మకూరు వైసిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి నామినేషన్‌కు ఖాదర్‌పూర్ గ్రామం నుండి అన్నవరపు తిరుపతి రెడ్డి, సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ర్యాలీ నిర్వహించి అధికసంఖ్యలో వాహనాలలో తరలి వెళ్లారు. విక్రమ్‌రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

ప్రజాశక్తి–అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం నామినేషన్ సందర్భంగా మండలంలోని నాయకులు తరలి వెళ్లారు. మండలం నుంచి 3వేల మంది పైగా మండల వైసిపి కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

మేకపాటి నామినేషన్‌కు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు, కృష్ణంరాజు పల్లి, నార్త్ కొండాయ పాలెం, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, ఎర్రంరెడ్డిపల్లి, తూర్పు బోయమడుగుల, తిమ్మారెడ్డి పల్లె, టి.కొండారెడ్డి పల్లె, గణేశ్వరపురం, డక్కునూరు, పలు గ్రామాల నుంచి ఉదయగిరిలో జరిగే వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నామినేషన్‌కు నాయకులు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. తోటల చెరువుపల్లిలో ముల్లంగి శ్రీనివాసులు, ఎర్ర ఓబయ్య, సర్పంచ్ మౌలాలి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ప్రజలకు సేవ చేసేందుకే పొంగూరు నారాయణ రాజకీయాల్లోకి వచ్చారని.. ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తారని నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం 52డివిజన్ ఇసుక డొంక,..13వ డివిజన్ బాలాజీ నగర్, లక్ష్మీ నగర్, బ్యాంకు కాలనీ పలు ప్రాంతాలలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో రోడ్లు, కాలువలు, నారాయణ వేసినవే అంటూ ప్రజలు, తెలియజేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో, నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు, ఈ ప్రాంతంలో కాలువలు, రోడ్లు ,ఎంతో శుభ్రంగా ఉండేవని కానీ నేడు ఈ ప్రభుత్వంలో కాలువలు శుభ్రం చేయక ఎంతో అధ్వానంగా దుర్వాసన వస్తుందన్నారు. స్థానిక ప్రజలు, తమ ఆవేదన తెలియజేశారన్నారు. నారాయణ అంటేనే అభివృద్ధి, విజయం ఆయనదేనని, కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించుకుంటామని, భరోసా కల్పిస్తున్నారన్నారు.

విశ్వశాంతిలో 'పది' అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కావలి

సోమవారం విడుదలైన ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కీర్తిని విజయదుంధుభి మోగించారు. ఈ సందర్భంగా స్కూలు కరెస్పాండంట్ దేవినేని వెంకటరమణయ్య మాట్లాడుతూ తమ విద్యార్థిని డి.భార్గవి 582 మార్కులు సాధించి, స్కూలు ఫస్ట్‌గా నిలిచిందని తెలిపారు. 30మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటే నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వారిలో 13మంది 600 మార్కులకు గానూ 500కుపైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు డి.భార్గవి 582, టి.రాజేంద్ర 578, ఎస్.కె.అఫ్రీన్ 575, ఎస్.మధు హర్షిణి 569, ఎస్.కె. రిజ్వానా 565, ఎస్.యశస్విని 564, కె.వి.ఎస్. కృతి జ్ఞానస 555, వి.మంజు భార్గవి 554, ఎస్.కె. థౌహిద్ అహ్మద్ 553, జి.అశోక్ రెడ్డి545,కే. హారిక 536, వి. మధు సాయి 535, జి. చైతన్యకి 514 మార్కులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు, అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా అభినందించారు.

నెల్లూరు కస్తూరిదేవిస్కూల్లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-నెల్లూరు

సోమవారం విడుదలైన ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో కస్తూరిదేవి హైస్కూ లు విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కీర్తిని విజయ దుంధుభి మోగించారు.ప్రీతి 551 మార్కులు, సునీత 548 మార్కులు సాధిం చారు. వీరిని స్కూల్ కరస్పాం డెంట్, హెచ్‌ఎం అభినందించారు.

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో 534 మార్కులు సాధించిన పదోతరగతి విద్యార్థి షేక్.నిజామొద్దీన్‌ను ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్, ఉపాధ్యాయులు మంగళవారం వారి ఇంటికి వెళ్లి షేక్ నిజాముద్దీన్ సన్మానించి నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఠాగూర్ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థానం షేక్ నిజామొద్దీన్ 534, ద్వితీయ స్థానం వై.ఆకాష్ 433, తృతీయ స్థానం ఎ.వెంకటేష్ 427, నాలుగో స్థానం ఎ.సునీల్ 415 మార్కులు సాధించారని తెలిపారు. షేక్ నిజామొద్దీన్ పాఠశాల మొదటి ర్యాంకు మార్కులతో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువచ్చాడని, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. షేక్ నిజామొద్దీన్ తండ్రి షేక్ అల్లాభక్షు, తల్లి ఆయేషాకు ప్రథమ పుత్రుడని తండ్రి టైలరింగ్ పనిచేస్తూ కుటుంబ పోషణ జరుపుతాడని, కుమారుడు మంచి ఉద్యోగం చేయాలన్న తన ఆశయాన్ని తీర్చేందుకు తన కుమారుడు కష్టపడి చదివి ర్యాంకులు సంపాదించాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్యాపకులు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థి తండ్రి అల్లాభక్షు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంకు రావడం తమ కుటుంబ సభ్యులకి ఎంతో ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ఫస్ట్ ర్యాంకు రావడానికి సహకరించిన పాఠశాల సిబ్బందికి, ట్యూషన్ మాస్టర్ ఏసుపాదంకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో వేణుగోపాల స్వామి రథోత్సవం, ఉస్మాన్ సాహెబ్ పేట ప్రాంతంలోని రామాలయ రథోత్సవాన్ని పురస్కరించుకోని ఆయా ప్రాంతాల్లో నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేటలో రామాలయం రథోత్సవం కారణంగా రేబాల హాస్పిటల్ సబ్ స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాహెబ్ పేట, రేబాల వీధి, ప్రకాష్ నగర్, పప్పుల వీధి, ఎన్‌డిఆర్ లేఔట్, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాలలో ఉదయం 07.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రాజేంద్ర నగర్ సబ్ డివిజన్ పరిధిలో వేణుగోపాల స్వామి రథోత్సవం కారణంగా డైకస్ రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి.రామయ్య బడి ఫీడర్ నందు కొండ దిబ్బ, అలంకార్ సెంటర్, బ్రాహ్మణ వీధి, రాజగారి వీధి, శివాలయం పరిసర ప్రాంతాలలో ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ప్రచారం చేస్తున్న ఇండియా బ్లాక్ నాయకులు

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించండి..!

ప్రజాశక్తి-గుడ్లూరు : కందుకూరు నియోజకవర్గంలో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి గౌస్ మోహిద్దిన్‌ను గెలిపించాలని గుడ్లూరు లో బుధవారం సిపిఎం నాయకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం ప్రారంభించారు. బిజెపి కూటమి అభ్యర్థులను ఓడించి కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌస్ మొహిద్దిన్ నీ గెలిపించాలని మండల సిపిఎం కన్వీనర్ జీ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, దామ కష్ణయ్య, కొమరగిరి అంజయ్య, కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త నరేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వాత్సవాయి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఎంబిఎ, ఎంసిఎ ఫలితాలలో

'కృష్ణచైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

విక్రమ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబిఎ, ఎంసిఎ, పీజీ సెకండ్ సెమిస్టర్ ఫలితాలలో కష్ణ చైతన్య కళాశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. పీజీ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని డైరెక్టర్లు ఆర్వి కష్ణారెడ్డి రానా ప్రమోద్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు వారి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.పీజీ కళాశాల డీన్స్ మల్లికార్జునయ్య, జ్యోతి, ప్రిన్సిపాల్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు, వారి అనుచరులు ప్రచార కార్యక్రమంలో భాగంగా పబ్లిక్, ప్రయివేటు భవనాలు, కట్టడాలు, స్థలాల్లో సంబంధిత యాజమాన్యపు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారి కన్నమ నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అనుమతులు తీసుకోకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో గోడలపై రాతలు, స్టిక్కర్లు, జెండాలు, ఫ్లెక్సీలు హోర్డింగుల వంటి చర్యలకు పాల్పడినట్లు ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రకమైయన చర్యల కారణంగా వివిధ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులకు రూపు చెరిగిపోయి తాత్కాలిక నష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల అనంతరం సదరు పోస్టర్లు /స్టిక్కర్లు /గోడల రాతలు / ఫ్లెక్సీలు వగైరాలు తొలిగించు నిమిత్తం సదరు ఆస్తులకు పూర్వస్థితి పునరుద్ధరణ చేయు నిమిత్తం ప్రభుత్వ ఖజానా నుంచి లేదా ప్రయివేటు ఆస్తుల విషయంలో సదరు యజమానులే ఖర్చులను భరించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం వారిచే జారీ చేయబడిన ప్రచార సంబందిత ముఖ్యమైన నియామావళి వివరించారు. భారతీయ శిక్షా స్మృతి సెక్షన్ 171 హెచ్ ,ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 127 ఏ ప్రకారం అడ్వైర్టైజెమెంట్ యాక్ట్,1997 లోని సెక్షన్ 3 , 4 ప్రకారం శిక్షార్హులు అని తెలిపారు.

గ్యాస్ వినియోగదారుల ఇక్కట్లు ..

సిలిండర్ల సరఫరాలో జాప్యం

ప్రజాశక్తి-కందుకూరు : భారత్ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కందుకూరు ప్రాంతంలో భారత్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సక్రమంగా అందడం లేదు. గత నాలుగు రోజులుగా కందుకూరు భారత్ గ్యాస్ ఏజెంట్ వద్ద స్టాకు లేదు. దీంతో వినియోగదారులు గ్యాస్ సిలిండర్ల కోసం కందుకూరు పట్టణంలోని కాళిదాసు వారి వీధిలో ఉన్న భారత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఖాళీ సిలిండర్లు తీసుకొని కార్యాలయం వద్దకు వస్తున్న వినియోగదారులకు స్టాక్ లేదని సమాధానం వస్తుంది. వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ సరఫరా కాకపోవడంతో తీవ్ర సమస్యగా మారింది. పట్టణ వినియోగదారులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఇంట్లో గ్యాస్ అయిపోయి సరఫరా కోసం ఎదురు చూస్తున్నారు. సిలిండర్ల కోసం బుక్ చేసిన ప్రజలు ఎదురు చూసి కార్యాలయం వద్దకు పరుగులు తీసు_న్నారు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేక ఇంట్లో వంట చేసుకోవడం ఎలా అని అయోమయో

పరిస్థితి నెలకొంది. భారత్ గ్యాస్ సరఫరాలో తీవ్ర జాప్యం అనేకసార్లు జరుగుతున్నట్లు చెబుతున్నారు.

రూ.11.59 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో బుధవారం రూ.11 లక్షలా 59 వేలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బాలాజీ నగర్ పరిధిలో రూ.2,00,000/-, సంతపేట పరిధిలో రు. 92,000/-, కోవూరు పరిధిలో రు.2,00,000/-, కావలి 1 టౌన్ పరిధిలో రు..5,00,000/-, సంగం పరిధిలో రు..1,67,000/- నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అదే విధంగా దగదర్తి పరిధిలో-42, సైదాపురం-10, బిట్రగుంట -35, కెపి పోర్- 21,జలదంకి-8, కలిగిరి-11, ఎఫ్‌జె వాష్-1900 లీటర్లు ఎస్ఈబి 182 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు.. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఏడు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ అభ్యర్థులుగా పోటీ చేయడానికి బుధవారం ఏడుగురు వ్యక్తులు సబ్ కలెక్టర్ కార్యాల యంలో నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. సత్యనారాయణ బిఎస్‌పి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. తాటికొండ రాంబాబు ఇండపెండెంట్‌గా నామినేషన్ వేశారు. ముచ్చు శ్రీనివాసులు, షేక్ రఫీ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు మరో సెట్ దాఖలు చేశారు.

ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరుతున్న గ్రామస్తులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గుడ్లూరు మండలం చినలాటిరిపిలో ఎస్‌సి కాలనికి చెందిన వార్డు మెంబర్ పూరిమిట్ల నారాయణ ఆధ్వర్యంలో పూరిమిట్ల సుబ్బారావు, మధు, శివ, శ్రీరాములు, రాము,మనోజ్ మనోహర్ కుటుంబాల వారు వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో టిడిపిలో చేరారు..పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో టిడిపి విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి -ఆత్మకూరు

గత పది పదేళ్లుగా రాష్ట్రం విడిపోయినప్పటి నుండి రాష్ట్రం, దేశం అధోగతిపాలైందని ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కమ్యూనిస్టు పార్టీలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవూరు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఎంపి బరిలో ఉన్న ఇద్దరు రెడ్ల మధ్య దళితుడు బరిలో ఉంటున్నారన్నారు. టిడిపి తరపున బడా పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , లక్ష కోట్ల స్కాంలో 16 రోజులు జైలు శిక్ష అనుభవించిన ఎ2 ముద్దాయి విజయ సాయి రెడ్డి మధ్యలో ఒక దళిత బిడ్డ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల రాజును సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు అభ్యర్థిగా

మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

ప్రకటించడం అభినందనీయమన్నారు. ఎంపీ అభ్యర్థిగా కె రాజును అభ్యర్థిగా ప్రకటించి ఒక జనరల్ స్థానంలో ఒక దళిత బిడ్డకు అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ గొప్పతనం అని తెలిపారు. ఎన్నికల్లో ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అలివేలి , ఆత్మకూరు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వనం నాగరాజు , జిల్లా రైతు సంఘం నాయకులు నూనె వెంగయ్య , జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి , సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని ఏ ఎస్ పేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా , అనంతసాగరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేము హరిబాబు , మండల ఉపాధ్యక్షులు షేక్ మక్బుల్ ఉన్నారు.